# ఇయ్యాల తెలంగాణ
IYYALATELANGANA

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ | శనివారం 21-06-2025 | సంపుటి :10 | సంచిక :18 | పేజీలు 8 | వెల. రూ౹౹ 4 /-


## పైన, కింద రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు: రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ: ప్రస్తుత ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే.. తెలంగాణ, ఎపి ఒకరికొకరు చెప్పుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను చర్చించామని పేర్కొన్నారు. బనకచర్లపై కూడా తమతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని తెలిపారు. తెలంగాణకు పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారు.. కానీ, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని గుర్తు చేశారు. ఈ నెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని తెలిపారు. అందులో బనకచర్లపై చర్చిస్తామని అన్నారు. ఒక అడుగు ముందుకేసి తామే ఎపిని చర్చలకు పిలుస్తామని పేర్కొన్నారు.మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలని.. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని రేవంత్ అన్నారు. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని.. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. 2016, 2018లో ఎపి సర్కారు రెండు జివోలు ఇచ్చిందని.. జివోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని అన్నారు. గోదావరి–పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని పేర్కొన్నారు. 86 రోజుల్లో 400 టిఎంసిలు తరలించేలా బనకచర్లను డిజైన్ చేశారని.. గోదావరిలో 968 టిఎంసిలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని.. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అందుకే ఈ వివాదమని.. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని.. వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని అన్నారు.

## ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం: మోదీ



పాట్నా: బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు.ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన–అర్బన్ (పీఎంఏవై–యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై–యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ట్రంప్ ఆహ్వానం తిరస్కరించా



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సున్నితంగా తిరస్కరించారు. ట్రంప్ ఆహ్వానం కంటే జగన్నాథుని జన్మస్థలమైన పూరీని దర్శించడానికే ఆయన తొలి ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి స్వయంగా శుక్రవారంనాడు భువనేశ్వర్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో వెల్లడించారు. రూ.18,600 కోట్లు విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఒడిశా విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. కొత్త రైళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, జగన్నాథుని జన్మస్థలానికి రావడం కోసం అమెరికాలో పర్యటించాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్టు చెప్పారు.ఒడిసాలో తొలి బిజేపీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోవడాన్ని, సుపరిపాలన అదించడాన్ని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. జూన్ 20వ తేదీ ప్రత్యేకమైన రోజని, ఈరోజుతో బీజేపీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుందని చెప్పారు. ప్రజాసేవ, ప్రజానమ్మకాన్ని ఏడాదిలో బీజేపీ ప్రభుత్వం పాదుకొలిపిందని అన్నారు. ఒడిశా ప్రజలు, ముఖ్యమంత్రి మోహన్ మాఝీ, ఆయన టీమ్ మొత్తానికి అభినందలు తెలియజేస్తున్నానని అన్నారు. 2024 జూన్‌లో ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో మోదీ పర్యటించడం ఇది ఆరోసారి.

## పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలి: ఎంఎల్సీ కవిత

ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించబోయే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోలవరం తెలంగాణపై జలకడ్గం ? ముంపు గోడుపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య వివక్షకు గురవుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని తెలిపారు.లేదంటే భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని అన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని తెలిపారు. భద్రాచల శ్రీరాముని గుడి తెలంగాణలో ఉండగా గుడికి సంబంధించిన వెయ్యి ఎకరాల దేవుని మాన్యం ఆంధ్రాలో ఉందని అన్నారు. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.




ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి అన్యాయం చేశారని విమర్శించారు. ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని, లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్పజెప్పారని మండిపడ్డారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని ఆరోపించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని దుయ్యబట్టారు. అప్పుడే పార్లమెంటులో తాము గళమెత్తామని, బీఆర్ఎస్ పార్టీ సభ్యులం పార్లమెంటులో మాట్లాడాము కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఆ నాడు కూడా ఏమి పట్టనట్టు వ్యవహరించారని తెలియజేశారు. అనంతరం సీపీఐ ? ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ మాట్లాడుతూ,కేంద్రంలో చంద్రబాబు కీలకంగా ఉండటంతోనే 2014లో అవసరం లేకపోయినా తెలంగాణలోని ఏడు మండలాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆంధ్రలో విలీనం చేసిందని అన్నారు. భద్రాచల రాముడికి మోదీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. పోలవరం ముంపులో భాగం కాని ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలుపుతూ ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. భద్రాచలంతో తెలంగాణ ప్రజలకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. భద్రాచలం లేని తెలంగాణను ఊహించడం కష్టమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఐదు గ్రామ పంచాయతీల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భద్రాచలం డెవలప్మెంట్ ఫోరం, ఐదు గ్రామ పంచాయతీల హక్కుల సాధన సమితి నాయకులు జంగిలి సంపత్, ఆవులూరి సత్యనారాయణ, దాసరి బాలకృష్ణ, రాసాల నర్సయ్య, గొల్లపల్లి శివ, కాటిబోయిన ఆనంద్, వివిధ ప్రజాసంఘాల నాయకులు వీరన్న, రూప్ సింగ్, లోకిని రాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## యోగా చేస్తే యోగ్యులు అవుతారు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్ జూన్ 20 యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు.ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

## ఇంగ్లీషతో సాధికారత..
## సిగ్గుచేటు కాదు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: ఇంగ్లీష్ భాష మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలకు ఇవాళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకౌంటర్ ఇచ్చారు. ఇంగ్లీష్ సిగ్గుపడే భాష కాదు అని, అది సాధికారతను కల్పించే భాష అన్నారు. ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పించాలని రాహుల్



అభిప్రాయపడ్డారు. కానీ బీజేపీ–ఆర్ఎస్ఎస్ ఆ భాషను పేద పిల్లలు నేర్చుకోకుండా చేస్తోందని, ఎందుకంటే ప్రశ్నించడం వాళ్లకు ఇష్టం ఉండదని, సమానత్వాన్ని వాళ్లు కోరుకోవడం లేదని రాహుల్ అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఇంగ్లీష్ భాష ఆనకట్ట కాదు అని, అదో వారధి అన్నారు.ఇంగ్లీష్ నేర్చుకోవడం సిగ్గుచేటు కాదు అని, అది సాధికారత ఇస్తుందన్నారు. ఇంగ్లీష్ గొలుసు కాదు అని, అది గొలుసుల్ని బ్రేక్ చేసే పరికరం అన్నారు. భారత దేశ పేద ప్రజలు ఇంగ్లీష్ నేర్చుకోవద్దన్న ఆలోచనలో బీజేపీ–ఆర్ఎస్ఎస్ ఉన్నట్లు రాహుల్ ఆరోపించారు. మాతృభాష తరహాలోనే ఇంగ్లీష్ భాష ముఖ్యమైందని, ఎందుకంటే అది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## ఎయిర్ ఇండియా సంస్థ కీలక నిర్ణయం..

### ఆ రూట్లలో విమాన సర్వీసులు రద్దు




న్యూఢిల్లీ, జూన్ 20: ఎయిర్ ఇండియా సంస్థను సొంతం చేసుకున్న టాటా గ్రూప్ సంస్థ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. పలు అంతర్జాతీయ విమాన సర్వీసులతోపాటు దేశంలో నడిచే వివిధ విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు కారణాలను సైతం ఆ సంస్థ వివరించింది. విమాన సర్వీసుల భద్రత తనిఖీలు, వాతవరణ పరిస్థితులు, ఆకాశ మార్గంలో విధించిన నిబంధనలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశదీకరించింది.అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురి కావడంతో వందలాది మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విమానయాన సంస్థను సొంతం చేసుకున్న టాటా సంస్థ.. ఎయిర్ ఇండియా విమానాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తోంది. అదీకాక ఇటీవల కాలంలో పలు ఎయిర్ ఇండియా విమానాల్లో సాంకేతిక సమస్యలు తరచూ ఎదురవుతున్నాయి. దీంతో ఈ విమానాల్లో భద్రతా ప్రమాణాలపై ఆ సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా ఈ తనిఖీలను ముమ్మరం చేసింది.దుబాయ్, చెన్నై, ఢిల్లీ, మెల్‌బోర్న్, పుణె, అహ్మదాబాద్, హైదరాబాద్, ముంబయి తదితర మార్గాల్లో ప్రయాణించే అంతర్జాతీయ, జాతీయ విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా సోదాహరణగా వివరించింది.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## అణుయుద్ధం మొదలైనట్టేనా

ప్రపంచం అణు యుద్ధానికి చేరువలో ఉందా? తాజా పరిణామాలు చూస్తే అదే భయం కలుగుతోంది. మాట్లాడితే తమ దగ్గర అణుబాంబులు ఉన్నాయని మాట్లాడుతున్నారు. ఇరాన్ దగ్గర న్యూక్లియర్ బాంబ్స్ ఉన్నాయో లేవో తెలీదు గానీ.. పాకిస్తాన్ నుంచి తీసుకొచ్చి మరీ ఇజ్రాయెల్‌పై వేస్తాం అనేలా వార్నింగ్ ఇచ్చింది ఇరాన్. మొన్న పాకిస్తాన్ కూడా అలాంటి బెదిరింపులకే దిగి సైలెంట్ అయింది. అంతకు ముందు ఉక్రెయిన్‌తో యుద్ధం సందర్భంగా అవసరమైతే అణుబాంబు తీస్తామన్నారు పుతిన్. దీన్ని బట్టి అర్థమవుతున్నదేంటంటే.. ముమ్ముందు మిస్సైల్స్, డ్రోన్స్, ఫైటర్ జెట్స్‌తో కాదు అణుబాంబులతో యుద్ధం జరిగేది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ తీవ్రత రోజురోజుకీ పెరుగుతుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తూ రెచ్చిపోతుంది. అయితే టెల్అవీవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ ఆయుధ తయారీ కర్మాగారాల సమీపంలో నివశించే పౌరులు తక్షణమే ఆ ప్రదేశాలను ఖాళీ చేయాలని తెలిపింది. ప్రజల భద్రత కోసం ఈ చెబుతున్నామని వెల్లడించింది.ఆయుధ తయారీ కేంద్రాల సమీపంలో నివశించే ప్రజలు అందరూ కూడా దయచేసి వెంటనే ఆ ప్రదేశాలను ఖాళీ చేయండి. మళ్లీ చెప్పే వరకు ఆ ప్రదేశాల దగ్గరకు రావద్దు. ఇక్కడ ఉండటం చాలా ప్రమాకరమని తెలిపింది. అయితే టెహ్రాన్‌తో పాటు ఆయుధాలు ఉన్న ప్రతీ చోట కూడా దాడులు జరుగుతాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఖట్జ్ వార్నింగ్ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడుతుందని, పశ్చిమాసియా కల్లోలం నివారించబడుతుందని ప్రపంచ దేశాలు భావిస్తున్న తరుణంలో ఒక్క రోజులోనే అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించి మంగళవారం నాటికి సరిగ్గా 1000 రోజులు పూర్తి కాగా, రష్యాపై అమాంతంగా అమెరికా దీర్ఘశ్రేణి ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టం (ఎటిఎసిఎంఎస్) బాలిస్టిక్ క్షిపణులను ఉక్రెయిన్ ప్రయోగించి దాడులు ముమ్మరం చేయడం విస్మయం కలిగిస్తోంది. ఈ క్షిపణులను ఉక్రెయిన్ యుద్ధంలో వినియోగించడం ఇదే మొదటిసారి. వీటిని వినియోగించుకోడానికి అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అనుమతించిన స్వల్ప కాలంలోనే ఉక్రెయిన్ అమెరికా క్షిపణులతో రష్యాపై దాడికి పాల్పడింది.ఈ క్షిపణులు రష్యాలోని 300 కిమీ దూరం వరకు లక్ష్యాన్ని సాధించగలవు. 1962 క్యూబా క్షిపణి సంక్షోభం తరువాత ఇంతవరకు అణువివాదం తలెత్తలేదు. మళ్లీ ఇప్పుడు అణువివాదం ముంచుకొస్తోంది.ఈ దాడులకు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ దేశంపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల దాడికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడమంటే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడమేనని ఆయన మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అణ్వస్త్ర వినియోగానికి సిద్ధమవుతున్నారు. పశ్చిమ దేశాలు తమ దేశంపైకి నేరుగా దాడికి పాల్పడితే అణ్వాయుధాలు ప్రయోగించడానికి వీలుగా అణుముసాయిదాను సవరించారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏదేశమైనా తమపై దాడికి పాల్పడితే దాన్ని ఆ కూటమి దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యా వద్ద వేలాదిగా అణ్వాయుధాలు పోగుపడి ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో అణువార్ హెడ్స్ ఉన్న దేశం రష్యాయే. 1994లో సోవియెట్ నుంచి విడిపోయే సమయానికి ఉక్రెయిన్ వద్ద కూడా భారీగానే అణ్వాయుధాలు ఉండేవి.కానీ రష్యాతో ఒప్పందంలో భాగంగా తన అణ్వాయుధాలన్నిటినీ ఉక్రెయిన్ నాశనం చేసింది. అందుకనే అమెరికాతో పాటు అణ్వాయుధాలు ఉన్న అనేక దేశాల సాయాన్ని ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ అండదండలతో రష్యాపై ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించింది. ఇందులో ఐదింటిని రష్యా కూల్చేసినట్టు, మరో క్షిపణిని నాశనం చేసినట్టు రష్యా ప్రకటించింది. ఇదిలా ఉండగా రష్యా సేనల దూకుడును తగ్గించడానికి ఉక్రెయిన్‌కు మరో ప్రమాదకర ఆయుధాన్ని అందించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. తాజాగా యాంటీ పర్సనల్ మైన్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వాలని బైడెన్ నిర్ణయించారు. ఇవి ఒక విధంగా మందుపాతరలు అని చెప్పవచ్చు. కీవ్ తమ భూభాగాలను కాపాడుకోవడానికి ఈ యాంటీ పర్సనల్ మైన్స్ బాగా ఉపయోగపడతాయని చెబుతున్నారు.యుద్ధం ముగిసిన తరువాత కూడా వీటిని భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడం కానీ, అవయవాలు కోల్పోవడం కానీ జరుగుతుంది. ఇలాంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా ఈ మైన్స్‌ను తయారు చేసినట్టు అమెరికా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ మందుపాతరల తయారీనే తాము నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించినా ఇప్పుడు ఉక్రెయిన్‌కు వాటిని అందివ్వడానికి సిద్ధపడడం చెప్పుకోదగిన విషయం. బైడెన్ ఇలాంటి నిర్ణయాలు అకస్మాత్తుగా తీసుకున్నారన్నది ప్రశ్న. చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాకుండా అన్ని మార్గాలు మూసివేయడానికే ఈ ప్రయత్నం అన్న అభిప్రాయం ఒకటి వినిపిస్తోంది. బైడెన్ బాధ్యతల నుంచి వైదొలగక ముందే శాంతి ఒప్పందానికి విఘాతం కలిగించడం మరో అభిప్రాయం.తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉక్రెయిన్‌కు సాయం నిలిపివేస్తానని, యుద్ధం ఆపివేస్తానని ట్రంప్ ప్రకటించారు. ఇప్పుడు ఎదురవుతున్న పరిస్థితుల్లో ట్రంప్‌కు తప్పనిసరిగా ఉక్రెయిన్ పక్షాన నిలబడవలసిన పరిస్థితి ఏర్పడేలా బైడెన్ వ్యూహం రూపొందించినట్టు తెలుస్తోంది. అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై దాడికి ఉక్రెయిన్ పంపించడంతో రష్యాకు సాయంగా ఉన్న ఉత్తర కొరియా రష్యాకు మరిన్ని ఆయుధాలను పంపించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను రష్యాకు ఉత్తర కొరియా తరలించింది. అయితే ఈ ఆయుధాలను వినియోగించే సామర్థం రష్యాకు లేకపోవడంతో వారికి శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర కొరియా నుంచి సిబ్బంది అక్కడికి వెళ్లింది.తాజా పరిణామాలతో మూడో ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం పొంచి ఉందని యూరప్ దేశాలు భయపడుతున్నాయి.

# బనకచర్ల ప్రాజెక్టు చుట్టూ రాజకీయం

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది.బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్‌గా, పొలిటికల్‌గా, లీగల్‌గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్‌ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ–చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం.తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్‌ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు.ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ప్రయోజనాలు ఇవే.తాము అధికారం చేపట్టగానే తెలంగాణ ప్రయోజనాలను రక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకే బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరతామని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకుని రాజకీయంగా ప్రజల మన్ననలు పొందే అవకాశం కలిగింది.అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను కాలరాసే పద్ధతిలో వ్యవహరించారని, తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింది. కేసీఆర్‌తో ఉన్న స్నేహ బంధం వల్లే జగన్ రాయలసీమ ప్రయోజనాలు మరిచిపోయి, ఈ ప్రాజెక్టు కట్టే విషయంలో అలసత్వం ప్రదర్శించారని, రాయలసీమ ద్రోహిగా జగన్‌ను చిత్రీకరించే అవకాశం చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు కల్పించింది.రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమ రాష్ట్రాల్లో సెంటిమెంట్ రేపే ఉత్ప్రేరకంగా బనకచర్ల ప్రాజెక్టు మారింది. ప్రాంతీయ సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఇరు రాష్ట్రాల సీఎంలకు కలగడానికి కారణం బనకచర్ల ప్రాజెక్టే. బనకచర్ల ప్రాజెక్టుపై నిరంతరం చర్చ పెట్టడం ద్వారా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలపై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా చేసే అవకాశం కల్పించిందీ ప్రాజెక్టు. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ప్రజలను తమ వైపు తిప్పుకునే అవకాశం ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు అవకాశం కల్పించిందనడంలో సందేహం లేదు.బనకచర్ల ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సీఎంలు ప్రధాన రాజకీయ అంశంగా మార్చడం ద్వారా రాజకీయ అజెండాను వారే డిసైడ్ చేస్తున్నారు. ఈ ఉచ్చులో ప్రతిపక్షాలు పడిపోవడం వల్ల పాలనా వైఫల్యాలు, హామీల అమలు వంటివి చర్చకు రాకుండా చూసే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం కల్పించిందీ బనకచర్ల ప్రాజెక్టు. ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలోకి పడవేసేలా చేసిందీ బనకచర్ల.


# ఇమడలేకపోతున్న ఈటెల



హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆయన అందులో ఇమడలేకపోతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఇప్పుడే ఆ పనిచేయకపోవచ్చు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజానికి బీజేపీ సిద్ధాంతాలకు ఈటల ఆలోచనలకు అసలు పొంతన లేదు. ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి కాగలిగారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు తర్వాత కేసీఆర్ వైఖరి వల్లనో, తనకు మంత్రి పదవి ఇచ్చినా తన మాటలు చెల్లుబాటు కావడం లేదన్న అక్కసుతోనే ఈటల రాజేందర్ గులాబీ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. కేసీఆర్ కు కాలేలా మాటలు మాట్టాడటంతో కేబినెట్ నుంచి బయటకు పంపారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరాలనుకున్నప్పటికీ అక్కడ తనకు రక్షణ లేదని భావించి ఈటల రాజేందర్ బీజేపీలో అనివార్యంగా చేరాల్సి వచ్చింది. బీజేపీ కేంద్రంలో ఉండటం, తనపై భూముల ఆక్రమణల కేసులు నమోదు కావడంతో ఊపిరి సలపని పరిస్థితుల్లో కమలం పార్టీలో సేద తీరేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలో రాను రాను తన పరిస్థితి ఏంటో తెలిసిపోయింది. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి సీనియర్ నేతలను దాటి తనకు అందే అవకాశాలు అంతంత మాత్రమేనన్న అంచనాకు వచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచినప్పుడు కూడా ఈటల రాజేందర్ అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారంటున్నారు. అంతటితో ఆగకుండా తనతో బీఆర్ఎస్ నేతలకు మంచి సంబంధాలున్నాయన్నఈటల, కేసీఆర్ మినహా తనతో అందరూ మాట్లాడుతున్నారని ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో చెబుతూ బీజేపీకి సిగ్నల్స్ పరోక్షంగా పంపినట్లయిందని అంటున్నారు. తనకు ప్రాధాన్యత దక్కకుంటే పార్టీ వీడతానని కూడా చెప్పకనే ఆయనచెప్పినట్లు స్పష్టమవుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా తనకు రానివ్వకుండా కొందరు అడ్డంపడ్డారని అందుకే బీజేపీలో ఉండి కేవలం పార్లమెంటు సభ్యుడిగానే మిగిలి పోవాల్సి ఉంటుందని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చినట్లుచెబుతున్నారు. 2024లో జరిగినలోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో తన వల్లనే ఎనిమిది పార్లమెంటు స్థానాలు తెలంగాణలో బీజేపీకి వచ్చాయన్న నమ్మకంతో ఉన్న ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెంచుకున్నారు. కానీ మోదీ ఈటల వైపు చూడలేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి వరించింది. బీజేపీలో ఉంటే తన రాజకీయ ఎదుగుదల ఉండదని భావిస్తున్న ఈటల రాజేందర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కూడా తాను ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అర్థమయింది. బీజేపీలో కొనసాగితే తనకు భవిష్యత్ లోనూ పదవియోగం లభించదని భావించి ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. ఈటల రాకను బీఆర్ఎస్ నేతలు కూడా కోరుకుంటుండటంతో ఆయన చేరిక ఎంతో దూరం లేదంటున్నారు.

# వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి

హైదరాబాద్, జూన్ 20, (ఇయ్యాల తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రం లో ఆషాడ మాసంలో జరిగే బోనాలు పండుగ జాతరకు ప్రారంభంలో పాతనగరంలోని ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనను కలిసి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ నుండి గుర్తింపు కార్డు, యూనిఫామ్ లాంటి సదుపాయాలు కల్పించడంతో పాటు ఆయా కులస్తులకు కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది.



పాతనగరంలో బోనాల పండుగ ఎంతో చరిత్ర కలిగిన వేడుక అని అనాదిగా పూర్వీకుల నుంచి అందించిన తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక పండుగ బోనాల పండుగ అని ఈ బోనాల పండుగ ఎన్నో ఉన్నతమైన పండగల కన్నా అంగ రంగ వైభవంగా గ్రామ దేవతలకు విశిష్ట సేవలు అందిస్తూ విశిష్ట పూజలు చేస్తూ వస్తున్న వృత్తి దారులకు సరైన గుర్తింపు అందడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వృత్తిదారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన వృత్తి దారుల సంఘానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తి దారుల సంఘం అధ్యక్షులు పేరోజి మహేశ్వర్ ప్రధాన కార్యదర్శి కొల్లూరు జ్ఞానేశ్వర్ కోశాధికారిగా గట్టు సుదర్శన్ సలదారులు నాగిల కృష్ణ బొమ్మరాజు దేవేందర్ పేరోజి ప్రదీప్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు వెంకటేష్ దేవులపల్లి పాండు బర్రెల జగదీష్ ముష్కిపేట శ్రీకాంత్ గుండ్ర నవీన్ కుమార్ చింతమల్ల మల్లేష్ కుల్పగిరి రామకృష్ణ గోవర్దన్ చారి తదితరులు పాల్గొన్నారు.

### 34వ జాతీయస్తాయి సీనియర్ వూషూ క్రీడా పోటీలలో నిజామాబాద్ జిల్లా వూషూ క్రీడాకారుడికి కాంశ్య పతకం.

ఈ నెల 14 నుండి19 తేదీన వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పూర్ణిమ యూనివర్సిటీ, జైపూర్, రాజస్థాన్ రాష్ట్రంలో 34వ సీనియర్ జాతీయా స్థాయి వుషు క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మన తెలంగాణ రాష్ట్రానికి ఒక్క కాంశ్య పతకం సాధించినట్లు తెలంగాణ రాష్ట్రా వుషు కోచ్ ఓఆ జావీద్ ఖాన్ మరియు తైమూర్ తెలిపారు .పతకం సాధించిన క్రీడాకారుడి వివరాలు. సీనియర్ తవులు విభాగంలో1. మహమ్మద్ అవైస్ (చంగ్ క్వాన్) విభాగంలో



కాంశ్య పతకం సాధించారు.ఈ పతకం సాధించిన క్రీడాకారుడు నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్రా మరియు నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ అయిన అబ్దుల్ ఒమర్ గారి దగ్గర 15 సంవత్సరాల నుండి ప్రత్యేక శిక్షణ తీసుకొంటున్నాడు. ఈ కాంశ్య పతకం సాధించిన క్రీడాకారుడిని మరియు జాతీయా స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాఖీ ప్రేమ్ రాజ్ గారు మరియు జనరల్ సెక్రటరీ అబ్దుల్ ఒమర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వేముల సతీష్, సనహుల్ల, యాకుబ్, వినోద్, సంతోష్ లు తది తరులు పాల్గొన్నారు.

# జూన్ 24న గాంధీ భవన్‌లో టీపీసీసీ కీలక సమావేశాము

టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరగనుందని గాంధీ భవన్ జరగనుందని అధ్యక్షుడు ప్రకటించారు ఉదయం 11 గంటలకు పీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (ఖంఅ) సమావేశంఅనంతరం పీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశం మద్యాహ్నం తర్వాత టీపీసీసీ నూతన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంకొత్తగా నియమితులైన నేతలకు నియామక పత్రాల అందజేతసమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొంటారు.



రంగారెడ్డి జిల్లా ఒలంపిక్ డే రన్ ఘనంగా ముగిసింది ఒలంపిక్ జ్యోతితో అంతర్జాతీయ క్రికెట్ కోచ్ జే.రాజశేఖర్ రెడ్డి

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం...

కరీంనగర్, జూన్ 20, (న్యూస్ పల్స్)కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ...కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.కేబినెట్ ఆమోదం.. వివాదంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు.ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.ఎవరికి లాభం?కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

## వృద్ధ దంపతులను బురిడీ కొట్టించిన కేటుగాడు

**గ్యాస్ ఇప్పిస్తానని రూ. 1500 కాజేసిన వైనం**

**లబోదిబోమంటున్న బాధితులు.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

యాచారం:గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లిన వృద్ధులను ఒక్కేటుగాడు బురిడీ కొట్టించాడు. వృద్ధ దంపతుల నుండి రూ. 1500 కాజేసీ పరారయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన నక్క పందరీ, పార్వతమ్మ దంపతులుయాచారం మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్దకు గ్యాస్ సిలిండర్ తీసుకునేందుకు వెళ్లారు. అయితే అప్పటికే భోజన సమయం కావడంతో సిబ్బంది షటర్ కిందికి తీసి లోపల భోజనం చేస్తున్నారు. దీంతో వృద్ధ దంపతులు ఏజెన్సీ బయటే ఉ న్నారు. వారిని గమనించిన ఒకేటుగాడు వారి వద్దకు వచ్చి గ్యాస్ సిలిండర్ ఇప్పిస్తానని రూపాయలు 1500 వారి నుండి తీసుకున్నాడు. నేను మీ ఇంటికి పంపిస్తా మీరు వెళ్లిపోండి అని చెప్పారు. ఆయన వాళ్ళు వెళ్లిపోకుండా అతని చుట్టే గమనిస్తున్నారు అదే సమయంలో అగాధకుడు గ్యాస్ బండి తీసుకొస్తా అని బైక్ స్టార్ట్ చేసుకొని వెళ్ళిపోయాడు తర్వాత భోజనం అయిపోయినా సిబ్బంది ఆఫీస్ సెట్టర్ ఓపెన్ చేయగా ఆ వృద్ధులు గ్యాస్ సిబ్బంది దగ్గరికి వెళ్లి మీ సిబ్బంది గ్యాస్ ఇస్తానని 1500 తీసుకున్నారు ఇవ్వండి సార్ అని అడగగా మేము లంచ్ చేస్తున్నాము అందుకే షెటర్ బందు చేసినాము మేము తీసుకోలేదు ఎవరు తీసుకున్నారని సీసీ కెమెరా ఫుటేజీ చూడగా గుర్తుతెలియని వ్యక్తులు మోసం చేసి ముసలి వాళ్ళ వద్ద 1500 దోచుకెళ్లినట్లు గుర్తించారు దీంతో ఇండియన్ గ్యాస్ యజమాని.సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు దీనిపై విచారణ చేసి కేటుగాన్ని కొన్ని పట్టుకోవాలని వృద్ధదంపతులు. ఇండియన్ గ్యాస్ యజమాన్యం శ్రీకాంత్ రెడ్డి. కోరుతున్నారు. అదేవిధంగా ఇండియన్ గ్యాస్ వినియోదారులు ఎప్పుడైనా ఆఫీసు లోపల సిబ్బంది కి మాత్రమే డబ్బులు ఇవ్వాలని ఇతరులు ఎవరు గ్యాస్ ఇప్పిస్తానని అడిగిన నగదు ఇవ్వవద్దని లబ్ధిదారులందరికీ తెలియజేస్తున్నారు.

## 5000 విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్: హిమంత



గౌహతి: అస్సాంలో సుమారు 5000 విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్ అయ్యాయని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికలకు ముందు విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు వెలుగులోకి రావడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం డిస్పూర్‌లోని లోక్ సేవా భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 5,000 ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్ అయ్యాయని తెలిపారు. ఇవి ఒక నిర్దిష్ట సమాజానికి సంబంధించినవి అని చెప్పారు. ఈ ఫేస్‌బుక్ ఖాతాలు ఎక్కువగా భారత్ బయట నుంచి నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రధానంగా అస్సాం ఎన్నికలకు సంబంధించిన కంటెంట్‌ను షేర్ చేయడంతోపాటు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు.కాగా, ఈ కొత్త ఫేస్‌బుక్ ఖాతాల విశ్వసనీయత కోసం ఐఐటీ గౌహతిని తమ లొకేషన్‌గా పేర్కొన్నారని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. వీటిని చెక్ చేయగా అలాంటి వ్యక్తులు అక్కడ లేరని తెలిసిందన్నారు. రెండు ఫేస్‌బుక్ ఖాతాలు బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు చెందినవిగా గుర్తించినట్లు చెప్పారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు తప్పుడు గుర్తింపు, అడ్రస్ వినియోగిస్తున్నారని ఆరోపించారు. కొత్తగా సృష్టించిన ఈ ఫేస్‌బుక్ ఖాతాలతోపాటు వాటి వెనుక ఉన్న వ్యక్తులపై ప్రభుత్వం నిఘా పెట్టిందన్నారు

## వారం పది రోజుల్లో రైతు భరోసా విడుదల


గజ్వేల్ జూన్ 20, (న్యూస్ పల్స్)గజ్వేల్ పట్టణంలో ఇందిరమ్మ గృహాల 2 వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ ను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందించారుఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారు. పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారు కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ రిలీప్ పండు ద్వారా ఇస్తున్నామని అన్నారు.900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చాము. గజ్వేల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తా. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. మానిఫెస్టోలో లేలున్న 13 వేల కోట్ల తో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడరాదని చౌక ధరల దుకాణాల ద్వారా ఒకే సారి 3 నెలల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతు భరోసా సాయం వారం పది రోజుల్లో రైతులందరికీ ఖాతాలోకి వస్తుంది. సొంతం ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా బీద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు.5 లక్షలతో 600 ఫీట్ల వరకు మాత్రమే ఇళ్ళు నిర్మించుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అర్హులు అందరికీ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది. విద్య, వైద్య, ఇండ్లు, ఇరిగేషన్, మౌలిక వసతులు కల్పన తదితర అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధి చేస్తా. దాదాపు 3000 ఇండ్లు గజ్వేల్ లో సాంక్షన్ చేసాము 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకోరాదు. 200 ఉచిత విద్యుత్ యూనిట్ల స్కీమ్ కింద రాని వారు అప్లయ్ చేసుకువాలి. 500 గ్యాస్ స్కీమ్ రాని అర్హత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో సమస్యలుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.జిల్లా కలెక్టర్ కే. హైమవతి మాట్లాడుతూ సొంత ఇంటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, గాజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, హోసింగ్ పీడీ దామోదర్ రావు, గాజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో వైభవ్ నగర్ పార్క్ ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అంబర్‌పేట, జూన్ 20 : బాగ్ అంబర్‌పేట డివిజన్ వైభవ్ నగర్‌లో సుందరీకరించిన పార్కును త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మా వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శుక్రవారం డివిజన్‌లోని వైభవ్ నగర్ పార్క్‌ను సందర్శించి పనులను పరిశీలించారు. పార్క్ ఇప్పటికే తుది దశలో ఉందని, రాబోయే కొన్ని రోజుల్లో ప్రారంభోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీని కోల్పోయాం.. విమాన ప్రమాదంలో మరణించిన సిబ్బందికి ఎయిర్ ఇండియా నివాళి



అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో పది మంది సిబ్బంది, ఇద్దరు పైలట్లు కూడా మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రమాదంలో మరణించిన సిబ్బందికి ఎయిర్‌లైన్స్ నివాళులర్పించింది. బరువెక్కిన హృదయంతో క్యాబిన్ సిబ్బందిని గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపింది. తమ ఫ్యామిలీని కోల్పోయామంటూ పేర్కొంది. ఈ మేరకు మరణించిన వారి సేవలను ఎయిర్‌లైన్స్ గుర్తు చేసుకుంది.ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. మరణించిన వారు అపర్ణ అమోల్ మహాదిక్, శ్రద్ధా మహాదేవ్ ధావన్, దీపక్ బాలాసాహెబ్ పాఠక్, ఇర్ఫాన్ సమీర్ షేక్, లమ్నుంథెం సింగ్సన్, మైథిలి పాటిల్, కొంగ్‌బ్రైలత్‌పం నగంథోయ్ శర్మ, సైనీతా అబిన్ చక్రవర్తి, మనీషా థాపా, రోష్ని రాజేంద్ర సోంఘారేగా పేర్కొంది. వారికి ప్రత్యేకంగా నివాళులర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.

## అర్హులందరికీ రేషన్ బియ్యం పంపిణీ : కలెక్టర్ సంతోశ్

బిజినేపల్లి, జూన్ 20 : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం అందజేయాలని, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ సజావుగా నిర్వహించాలని, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా చూడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్



బాదావత్ సంతోశ్ అన్నారు. శుక్రవారం బిజినేపల్లి మండలం వెలుగొండ, బిజినేపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రేషన్ డీలర్ ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటిస్తూ బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. వానాకాలం నేపథ్యంలో రవాణా, ఇతర ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్‌లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 65.69 శాతం పంపిణీ పూర్తయిందని వివరించారు. ఇప్పటి వరకు 1,60,351 మంది లబ్ధిదారులు మూడు నెలల సన్న బియ్యం అందుకున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న మొత్తం 2,43,720 రేషన్ కార్డులకు గాను జూన్, జూలై, ఆగస్టు నెలలకు బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున మొత్తం 14,169.405 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంకా బియ్యం అందుకోని లబ్ధిదారులు ఈ నెలాఖరు వరకు తీసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ వెంట బిజినేపల్లి తాసీల్దార్ మున్నూరోద్దీన్,రాజు, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

ఉప్పల్, జూన్ 20 : ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి బ్యాడ్జలను, ప్లేట్లను పంపిణీ చేశారు.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందిస్తున్నామని చెప్పారు. అలాగే క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికం అందజేస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పైచదువులు చదవలేని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి



ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్‌ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి తెలియజేశారు.

## ఎల్బీ స్టేడియంలో యోగా దినోత్సవానికి కౌంట్ డౌన్

హైదరాబాద్,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 24 గంటల కౌంట్డౌన్ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హైదరాబాద్ వాసులు హజరయక్యారు. ఎల్బీ స్టేడియం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో వెలుగులీనుతోంది. కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుత బహుమతి యోగా..ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు, ఆ దేశాధినేతలు, ఆ దేశాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో యోగాను గుర్తించి, ఆచరిస్తున్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన అంశం. ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసినందుకు తెలంగాణ గడ్డ నుంచి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకలు జరుపుకోవాలి. ఈరోజు యోగా 24 గంటల కౌంట్ డౌన్ వేడుకలను ఎల్బీ స్టేడియంలో నిర్వహించుకుంటున్నాం.రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలుగు నేల విశాఖపట్నంలో 5 లక్షల మందితో కలిసి యోగాలో పాల్గొనడం సంతోషకరం. తెలుగు ప్రజలు గర్వించాల్సిన విషయమని అన్నారు.యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి.

## త్రిపురారం మండలంలోని పలు గ్రామాల్లో రేపు విద్యుత్‌కు అంతరాయం

త్రిపురారం, జూన్ 20 : నల్లగొండ జిల్లా త్రిపురారం మండలంలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. ఎర్రబెల్లి సబ్ స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ కామారెడ్డిగూడెం ఫీడర్ లైన్‌లో ఉన్న లూజ్ లైన్లకు ఇంటర్ పోల్స్ ఏర్పాటు చేస్తున్నారు. కావునా మండలంలోని కామారెడ్డిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ ఏఈ ఎ.బాలు శుక్రవారం తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఇయ్యాల తెలంగాణ



# అరెస్ట్ చేద్దామా... వద్దా...

## మధనంలో రేవంత్ సర్కార్

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్) ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం.బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు. తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు. ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్ కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది. తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీబీఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎాఖీఆఖ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఊఖీఆఅఐలు ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి

## అవినీతితో నిండిన ఐదు శాఖలు

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. : లంచం.. అవినీతి.. ఇవి దేశాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత ప్రమాదకరమైన జబ్బు. ఇది ఉగ్రవాదం కన్నా భయంకరమైనది. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి అంటే.. ప్రజలకు సేవ చేయాలని అనుకునేవారు. కానీ నేడు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఉద్యోగం వస్తే బాగా లంచాలు తీసుకుని సంపాదించుకోవచ్చు అని భావిస్తున్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఇదే ధోరణితో ఉన్నారు. రాబోయే అవినీతి విస్పృంకల రూపం దాల్చే ప్రమాదం ఉంది. ఇక ప్రజలు కూడా లంచం ఇస్తేనే ప్రభుత్వ శాఖల్లో పని అవుతుంది అన్న భావన పెరుతోంది.ప్రభుత్వ శాఖల్లో ఏ పని కావాలన్నా లంచం ఇవ్వాల్సిందే. డబ్బులు ఇస్తేనే అధికారులు పని చేస్తున్నారు. కొన్ని శాఖల్లో ఈ లంచం వందల రూపాయల్లో ఉంటే కొన్ని శాఖల్లో వేలు, తర్వాత లక్షలు, కోట్లలో కూడా ఉంది. ఇక ప్రజలు కూడా లంచాలు ఇస్తేనే పని అవుతంది అన్న బావనలో ఉన్నారు. కొందరు ధైర్యంగా ఏసీబీకి పట్టిస్తున్నారు. కఠిన శిక్షలు లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగుల తీరులో మార్పు రావడం లేదు.ఇక తెలంగాణలో అన్ని శాఖల్లో అవినీతి జరుగుతోంది. ఆ శాఖ ఈ శాఖ అనే తేడా లేకుండా ఎందెందు వెతికినా అవినీతి విస్తరించింది. అయితే కొన్ని శాఖల్లో విపరీతంగా ఉంది. ఎక్కువ అవినీతి జరిగే ఐదు శాఖలు ఇలా ఉన్నాయి.

రెవెన్యూ శాఖ..

భూమి రిజిస్ట్రేషన్, ఆస్తి బదిలీలు, భూ సంబంధిత సమస్యలలో అవినీతి ఆరోపణలు తరచూ వినిపిస్తాయి. భూ రికార్డుల సవరణలు, లైసెన్స్‌లు, క్లియరెన్స్‌లలో లంచాలు ఇవ్వడం లేదా అక్రమ లావాదేవీలు జరగడం వంటి ఫిర్యాదులు ఉంటాయి.

పౌర సరఫరాల శాఖ:

రేషన్ కార్డుల పంపిణీ, సబ్సిడీ పథకాలు మరియు ఆహార ధాన్యాల సరఫరా వంటి కార్యకలాపాలలో అవినీతి ఆరోపణలు ఎదురవుతాయి. సబ్సిడీల దుర్వినియోగం లేదా నకిలీ లబ్ధిదారుల సృష్టి వంటి సమస్యలు తలెత్తవచ్చు.

ఎక్సైజ్ శాఖ..

మద్యం లైసెన్స్‌లు, చట్టవిరుద్ధమైన మద్యం వ్యాపారం, ఎక్సైజ్ రెవెన్యూ సేకరణలో అవినీతి ఆరోపణలు ఉంటాయి. ఈ శాఖ మద్యం, మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలను అమలు చేస్తుంది, ఇక్కడ లంచాలు లేదా అక్రమ కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంది.

రవాణా శాఖ..

వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ, రోడ్ టాక్స్ సేకరణలో అవినీతి ఆరోపణలు సాధారణం. అక్రమ రవాణా లేదా నిబంధనలను ఉల్లంఘించడానికి లంచాలు ఇవ్వడం వంటి సంఘటనలు నమోదవుతాయి.

మున్సిపల్ శాఖ:

భవన నిర్మాణ అనుమతులు, జోనింగ్ క్లియరెన్స్, మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులలో అవినీతి ఆరోపణలు తలెత్తుతాయి. కాంట్రాక్టులు, టెండర్‌లలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య



జనగామ:తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అంఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమిని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడితాడు బాపురావు,జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 2,38,247 మంది రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల రైతు భరోసా నిధులు జమ


### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,38,247 మంది రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. నాలుగు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 2,38,472 మంది రైతుల ఖాతాలలో రూ. 214 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు. రైతులు కొత్త పాస్ బుక్కులు(05.06.2025 రోజు వరకు) వచ్చిన వారు వ్యవసాయ విస్తీర్ణాధికారులను కలసి సరైన పత్రాలను సమర్పించాలని అన్నారు. వాడుకలో ఉన్న బ్యాంకు అకౌంట్ నెంబర్లను అందించాలని కలెక్టర్ సూచించారు.

## టోలి చౌకిలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

హైదరాబాద్‌నగర సిపి సివి ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారా అమౌంట్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి,4 ఏసీపీలు, 15 సీఐ,18 ఎస్ఐల తో పాటు 300 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 300 ఇండ్లను తనిఖీ చేసిన పిమ్మట 28 మంది ఆఫ్రికాకు చెందిన వారి పాస్పోర్ట్ తనిఖీ కోసం పోలీస్ స్టేషన్కు తీసుకొని వెళ్లారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను కూడా పోలీసులు జప్తు చేశారు. మరో ఇంట్లో అక్రమంగా పెట్టుకున్న సిలిండర్లు కూడా జప్తు చేశారు. పాస్పోర్ట్ వ్యాలిడిటీ సరిగ్గా లేని వారిపై కేసులు చేస్తామని గోల్కొండ ఏసిపి ఫయాజ్ తెలిపారు.

## జెట్ స్పీడ్ లా విచారణ



# ఫోన్ల ట్యాపింగ్...

హైదరాబాద్, జూన్ 20, (న్యూస్ పల్స్)ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 ప్రభాకర్ రావు అమెరికా నుంచి భారత్‌కు రావడంతో.. విచారణ జెట్ స్పీడ్‌లో కొనసాగుతుంది. ఇప్పటికే పలుమార్లు సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు.. గురువారం మరోసారి విచారణకు వెళ్లారు. దాదాపు 8 గంటలపాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు సిట్ అధికారులు. మావోయిస్టుల సానుభూతిపరులని వందల మంది ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టు గుర్తించారు. అయితే ఆ లిస్ట్ లో ఒక్కరిపై కూడా కేసులు నమోదు కాలేదు. అప్పుడు మావోయిస్ట సానుభూతిపరులు ఎలా అవుతారంటూ ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నించింది. ఈ కేసులో ఇప్పటికే పలువురు బాధితుల నుంచి సిట్ అధికారులు వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. మరికొంతమందిని విచారించారు. ఈ క్రమంలో ఇవాళ మరోసారి సిట్ ముందుకు వెళ్లనున్నారు ప్రభాకర్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు. 2023 నవంబర్ 15న 650 మంది ఫోన్లు ట్యాప్ చేసిన వ్యవహారంపై ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్ట్ సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించింది. పదవీ విరమణ పొందిన తర్వాత.. ఓఎస్డీగా ఉన్న ప్రభాకర్ రావును.. గత ప్రభుత్వ హయాంలో.. ఫోన్ లీగల్ ఇంటర్ సెప్షన్ డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడంపైనా సిట్ విచారిస్తోంది. డిజిగ్నేటెడ్ అథారిటీ హోదాలో కేవలం.. 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టాలి. 7 రోజుల తర్వాత ఫోన్ కాల్స్‌పై నిఘా పెట్టాలంటే.. రివ్యూ కమిటీ అనుమతి పొందాలి. కానీ గడువు ముగిసినా.. ఎలాంటి అనుమతులు లేకుండా.. ఇష్టమొచ్చినట్లుగా.. చట్ట విరుద్ధంగా ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడినట్లు గుర్తించారు. నిందితులు, బాధితుల వాంగ్మూలాల ఆధారంగా విచారణ. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితులు, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. ఇప్పటికే.. 650 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరుపై ఆయనేం చెబుతారన్నది నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పని ప్రభాకర్ రావు. ప్రభాకర్ రావు విషయంలో సిట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన విచారణకు సహకరించక పోవడం వల్ల.. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నారు. ఆయనకు ఇచ్చిన రిలీఫ్‌ని రద్దు చేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసే అవకాశం ఉంది. త్వరలోనే.. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ స్టేట్‌మెంట్‌ని కూడా పోలీసులు నమోదు చేయనున్నారు. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి.. ప్రభాకర్ రావు టీం వందల పెన్ డ్రైవ్స్ కొనుగోలు చేసి కాల్స్ రికార్డ్ చేసి వాటిని కాపీ చేసి కావలసిన వారికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. ఆ పెన్ డ్రైవ్ లు ఎవరెవరికి ఇచ్చారనే దానిపై ప్రభాకరావ్ ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో ఆ పెన్ డ్రైవ్ లు దొరికితే కీలక సాక్ష్యాలుగా మారనున్నాయి. ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకపోతే సుప్రీంను ఆశ్రయించనున్న సిట్. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావుకున్న రిలీఫ్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్ట్‌ను కోరనున్నారు సిట్ అధికారులు. ఇప్పటికే ప్రభాకర్ రావు వాంగ్మూలాన్ని రికార్డ్ చేసిన అధికారులు ఆయన ఇచ్చిన కీ డీటెయిల్స్ ఆధారంగా ప్రణీత్ రావును విచారించారు. కొట్టివేయాలని కోరనున్న సిట్ బృందం. అటు ఫోన్ ట్యాపింగ్ మంటలు ఏపీని చుట్టేశాయి

# రెండు వారాలు చక్కెర తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చక్కెర మన జీవితంలో ఒక భాగమైంది. దీనిని తీసుకోవడం అనేది మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా స్వీట్స్ అంటే ఇష్టం ఉండని వారు ఉండరు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. సంతోషంగా ఉల్లాసంగా ఉండటానికి సహాయపడుతుంది. కానీ చక్కెరను ఎక్కువగా తీసుకుంటే అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా బరువు పెరుగుతారు. దంతాలు పుచ్చిపోవడం, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. గుండె జబ్బులతో పాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. కనుక దీనిని వీలైనంతవరకు తక్కువ మోతాదులో తీసుకోవడం ఉత్తమం. చక్కెరను పూర్తిగా రెండు వారాల పాటు తీసుకోవడం మానేస్తే మీ శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. చక్కెర తీసుకోవడం నిలిపివేస్తే: చక్కెరను నిలిపివేసినప్పుడు, మీ శరీరం ప్రతిస్పందించడం ప్రారంభిస్తుంది. మీరు అలసట, తలనొప్పి లేదా చిరాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. చక్కెర కోసం మీ శరీరం ఆరాటపడుతుంది. ఈ లక్షణాలు సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతాయి. మొదటివారంలో చక్కెరను తొలగించడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మీరు బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. చక్కెరను తగ్గించడం వల్ల మీరు కేలరీలను తగ్గించుకోవచ్చు. మీ చర్మం మెరుగుపడుతుంది. చక్కెర వాపును కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? రెండు వారాల తరువాత: చక్కెర కోసం కోరికలు తగ్గుతాయి. ఇది చక్కెరను నివారించడం సులభం అవుతుంది. మానసిక స్థితిలో మెరుగుదల కన్పిస్తుంది. చక్కెర మానసిక కల్లోలం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర పేగులో చెడు బ్యాక్టీరియాను పెంచుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. చక్కెరను తగ్గించడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. చక్కెరను తగ్గించడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!" చక్కెరను తగ్గించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చక్కెర అధిక రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర ఇన్సులిన్ నిరోధకతను పెంచుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చక్కెర క్యాన్సర్ కణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలకు బదులుగా సహజమైన ఆహారాలను ఎంచుకోవడం మంచింది.. చక్కెర పానీయాలకు బదులుగా నీరు లేదా టీ త్రాగండి. స్వీట్లు , డెజర్ట్లను పరిమితం చేయండి. చక్కెరను తగ్గించడం వల్ల మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మార్పులను మీ జీవితంలో చేర్చడం ద్వారా మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు మరియు ఎక్కువ కాలం జీవించవచ్చు.

# బరువు తగ్గాలంటే ఉదయం ఈ పనులు తప్పక చెయ్యండి!

ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరం కోరుకుంటాం. ఇక ప్రస్తుతం సమాజంలో ఆరోగ్యం నిజంగానే మహాభాగ్యంగా మారిపోయింది. ప్రతి ఇంట్లోనూ అనారోగ్యంతో బాధపడుతున్నవాళ్ళు ఎక్కువైపోయారు. ముఖ్యంగా ఊబకాయం సమస్య మనుషులను రోగాలపాలు చేస్తుంది. విపరీతంగా బరువు పెరిగి, ఫలితంగా అనేక రోగాలు వస్తున్న పరిస్థితి ఉంది. అయితే అటువంటివారు బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఏం చేయాలి? ఏ పనులతో మనం బరువు తగ్గడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి చెయ్యండి ఇక బరువు తగ్గాలనుకుంటున్న వారు ఉదయం చేసే దినచర్య బరువు తగ్గడానికి ఒక గొప్ప మార్గంగా చెప్పవచ్చు. ఎవరైతే బరువు తగ్గాలని గట్టి ప్రయత్నం చేస్తారో అటువంటి వారు ముఖ్యంగా తెల్లవారుజామున 5 పనులు చేయాలి. ఈ ఐదు పనులను క్రమ పద్ధతిలో ప్రతిరోజు చేస్తే ఖచ్చితంగా బరువు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. ప్రతి ఒక్కరూ సమయానికి నిద్రలేవాలి. బరువు తగ్గాలనుకునేవారు నిర్దిష్ట నిద్ర సమయాన్ని కేటాయించుకోవాలి. మార్చిలో శుక్రుడి అరుదైన కదలికలు.. ఈ రాశులు మట్టి పట్టుకున్నా వజ్రం అవుతుంది ఉదయం నిద్ర లేచాక ఇవి చెయ్యండి సూర్యోదయం కాకముందే నిద్రలేచి ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి. ప్రతిరోజు ఒకే సమయంలో నిద్ర లేవడం బరువు నిర్వహణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునేవారు ఉదయం నిద్ర లేచిన తర్వాత గోరువెచ్చని నీటిని తాగాలి. ఉదయాన్నే గోరువెచ్చని నీళ్లను తాగడం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. జీవక్రియలు వేగవంతంగా మారి అవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఉదయం ఈ పనులతో బరువుకు చెక్ బరువు తగ్గాలి అని భావించేవారు ఉదయం అల్పాహారాన్ని అస్సలు మర్చిపోకూడదు. ఆరోగ్యవంతమైన అల్పాహారాన్ని తీసుకోవాలి ఇక అల్పాహారాన్ని కూడా మితంగా తీసుకోవాలి. ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారాన్ని అల్పాహారంగా చేసుకుంటే మంచిది. బరువు తగ్గాలని భావించేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఉదయం దినచర్యలో వ్యాయామాన్ని ఒక భాగం చేసుకోవాలి. జాగింగ్, యోగ, బ్రిస్క్ వాకింగ్ వంటివి చెయ్యాలి. ఉదయాన్నే వ్యాయామం చేయడం బరువు తగ్గడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇవి చెయ్యండి.. ఈజీగా బరువు తగ్గుతారు అంతేకాదు ప్రశాంతతను అలవాటు చేసుకోవడానికి మెడిటేషన్ చేయాలి. బరువు తగ్గడంలో మెడిటేషన్ కూడా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. చాలామంది ఒత్తిడితో బరువు పెరుగుతారు. అందుకే ఒత్తిడిని తగ్గించి బరువును నియంత్రించడానికి మానసికంగా ఆరోగ్యంగా ఉండడం కూడా చాలా అవసరం. ధ్యానం ఒత్తిడి స్థాయిలను తగ్గించి హార్మోన్లను సమతుల్యం చేయడానికి దోహదం చేస్తుంది. ప్రతిరోజు ఉదయం ఎవరైతే ఈ పనులు నిర్దిష్ట సమయంలో చేస్తారో వారు కచ్చితంగా బరువు తగ్గుతారు.




# నల్ల రంగు టమోటా తింటున్నారా..? అయితే జరిగేది ఇదే..!

టమోటాలు సాధారణంగా ఎరుపు రంగులోనే అందరూ చూసి ఉంటారు. కానీ నల్ల టమోటాలు కూడా ఉంటాయానేది అతి తక్కువ మందికి తెలుసు. అయితే ఎరుపు రంగు టమోటాలు కన్నా నల్ల రంగు టామోటాల్లోనే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. మరి నల్ల రంగు టమోటాల్లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను ఏంటో తెలుసుకుందాం.నల్ల టమోటాలు కూడా తియ్యగా, పుల్లగా మరియు జ్యుసిగా ఉంటాయి, నల్ల టమోటాలు సాధారణంగా ముదురు ఎరుపు లేదా ఊదా రంగులో ఉంటాయి, దాదాపు నల్లగా కనిపిస్తాయి. నల్ల టమోటాలు సాధారణంగా తీపి మరియు పుల్లని రుచిని కలిగి ఉంటాయి. వాటిలో కొద్దిగా పొగ రుచి కూడా ఉంటుంది.నల్ల టమోటాలు విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి, మరియు వాటిలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది. నల్ల టమోటాలను సలాడ్లు, సాస్‌లు మరియు ఇతర వంటకాలలో ఉపయోగించవచ్చు. వాటిని కాల్చి లేదా



వేయించి కూడా తినవచ్చు.నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి. వాటిలో విటమిన్ సి, పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ కూడా అధికంగా ఉంటుంది, ఇది క్యాన్సర్ మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? నల్ల టమోటాల యొక్క కొన్ని ప్రయోజనాలు: నల్ల టమోటాలలో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం మరియు ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.నల్ల టమోటాలలో ఆంథోసియానిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరానికి హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.నల్ల టమోటాలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. నల్ల టమోటాలు సాధారణ టమోటాల కంటే కొంచెం తీపిగా మరియు రుచిగా ఉంటాయి. నల్ల టమోటాలను ఎలా ఉపయోగించాలి: నల్ల టమోటాలను సలాడ్లలో ఉపయోగించడం వల్ల వాటి రుచి మరియు పోషక విలువ పెరుగుతుంది.నల్ల టమోటాలను కూరలు, సాస్‌లు మరియు సూప్‌లలో ఉపయోగించవచ్చు.నల్ల టమోటాలను చిన్న ముక్కలుగా చేసి స్నాక్స్‌గా తినవచ్చు. నల్ల టమోటాలు ఆరోగ్యానికి చాలా మంచివి మరియు వాటిని వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. మీరు వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ లక్షణాలు ఉంటే ఫ్యాటీ లివర్ ఉన్నట్టే ... జాగ్రత్త!



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కచ్చితంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అనారోగ్యకరమైన జీవనశైలి, ఊబకాయం మనలో ఫ్యాటీ లివర్ సమస్యను పెంచుతుంది. కాలేయంపై కొవ్వు అధికంగా పేరుకుపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ప్రస్తుతం సమాజంలో చాలామంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అసలు ఈ ఫ్యాటీ లివర్ సమస్య ఎలా వస్తుంది దీని లక్షణాలు ఏమిటి అనేది తెలుసుకుందాం. ఈ కారణాలతో ఫ్యాటీలివర్ సమస్య సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడంతో, అధిక బరువు, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, డయాబెటిస్ మెల్లిటస్, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో అధిక స్థాయి కొవ్వులు, మెటబాలిక్ సిండ్రోమ్ కారణంగా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిన వారికి కొన్ని లక్షణాలు కచ్చితంగా కనిపిస్తాయి. థియేటర్‌లో ఎక్కువ రోజులు ఆడి ప్రపంచ రికార్డు నెలకొల్పిన తెలుగు సినిమా ఈ లక్షణాలతో ఫ్యాటీ లివర్ సమస్య ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారి కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. రక్తంలో బిలురూబిన్ పెరిగి చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో కనిపించడం ప్రారంభమవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. చర్మంపై దురద సమస్య కనిపిస్తుంది. విపరీతంగా బరువు పెరుగుతారు. ఫ్యాటీ లివర్ వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువుతో పాటు ఈ లక్షణాలు దీనివల్ల బరువు పెరిగే సమస్య ఎక్కువవుతుంది. దీని కారణంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి నిద్రలేమి ఒక సహజ లక్షణంగా ఉంటుంది. ప్రతిరోజు రాత్రి సరిగా నిద్ర పోలేక వారు ఇబ్బంది పడతారు. రోజంతా అలసటగాను, బద్ధకంగానూ ఉంటారు. నోటీసులు 5 ప్రారంభ దశలో జీవనశైలిలో కొన్ని మార్పులతో ఫ్యాటీ లివర్ కు చెక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారికి పీరియడ్స్ క్రమ రహితంగా ఉంటాయి. నెలసరి సరిగ్గా రాక మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఎవరికైతే ఈ లక్షణాలు ఉంటాయో వారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నట్లుగా గుర్తించాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో ఉన్నట్లయితే, వారి లిలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్ వ్యాధిని నివారించవచ్చు లేదా తగ్గించవచ్చు.

# లొట్టలేసుకుని ఆల్చిప్పలు తింటున్నారా? అసలు విషయం తెలిస్తే మాత్రం ఆగలేరు!

సీ ఫుడ్స్ అనగానే మనకు వెంటనే గుర్తుకు వచ్చేవి చేపలు, రొయ్యలు, పీతలు, ఎండ్రకాయలు. కానీ విదేశాల్లో మాత్రం ఎక్కువగా ఆల్చిప్పలను తినడం ఫ్యాషన్. వీటిని సూప్ రూపంలో కూడా తీసుకుంటారు. జపాన్, అమెరికా దేశాల్లో ఎక్కువగా తింటుంటారు. అయితే మనదేశంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఆల్చిప్పలను తెగ తింటున్నారు. వీటిని తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆల్చిప్పల యొక్క ప్రయోజనాలు ఆల్చిప్పలు అనేక రకాల పోషక పదార్థాలకు మంచి మూలం. ఇందులో ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, జింక్ మరియు ఐరన్ వంటివి ఉన్నాయి. దీనిలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది, ఇది కండరాల నిర్మాణం , మరమ్మత్తుకు అవసరం. ఈ ఆల్చిప్పలలో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి, మెదడు పనితీరుకు మంచివి. దీనిలో ఉండే విటమిన్ బి12 నాడీ వ్యవస్థకు , ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. వీటిని తీసుకోవడ వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంపొందిస్తుంది. గాయాలు మానడానికి తోడ్పడుతుంది. దీనిలోని ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. ంశ్రీబనీ ఖీవజీట విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే ఆల్చిప్పలు యొక్క నష్టాలు కొన్ని రకాల ఆల్చిప్పలలో పక్షవాతపు షెల్ఫిష్ పాయిజనింగమరియు డయాస్ఫోర్రిక్ షెల్ఫిష్ పాయిజనింగ్ వంటి టాక్సిన్స్ ఉండవచ్చు. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు మరియు నరాల సమస్యలకు కారణమవుతాయి. కొన్ని రకాల టాక్సిన్స్ , బ్యాక్టీరియా ఉండవచ్చు, ఇవి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. అలర్జీలు కూడా చాలా సాధారణం. ఈ టాక్సిన్స్ వికారం, వాంతులు, విరేచనాలు , నరాల సమస్యలకు కారణమవుతాయి. ఆల్చిప్పలలో సాల్మొనెల్లా ఇ. కోలై వంటి బ్యాక్టీరియా ఉండవచ్చు. ఈ బ్యాక్టీరియా ఆహార విషానికి కారణమవుతాయి. ఆల్చిప్పలు అంటే అలర్జీ ఉన్నవారికి దురద, దద్దుర్లు, వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతాయి."మహిళలకు వైట్ డిశ్చార్జ్ ఎందుకు అవుతుంది? ఇది ప్రమాదమా ?" ఆల్చిప్పలను ఎలా తీసుకోవాలి ఆల్చిప్పలను తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం . తాజాగా ఉన్న ఆల్చిప్పలను మాత్రమే కొనండి. వీటిని బాగా ఉడికించడం వల్ల టాక్సిన్స్ , బ్యాక్టీరియాను చంపడానికి సహాయపడుతుంది. అలర్జీ ఉన్నవారు ఆల్చిప్పలను తీసుకోకూడదు. ఆల్చిప్పలు రుచికరమైనది , పోషకమైనది, కానీ దానిని తీసుకోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కనుక వీటిని తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. మీకు ఆల్చిప్పల గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి..

# సందడిగా మారిన విశాఖ



విశాఖపట్టణం, జూన్ 20, విశాఖపట్నం నగరం ఇప్పుడు పండగలా మారిపోయింది. నగరమంతా సందడిగా మారనుండటంతో రెండు రోజుల పాటు అధికారిక సెలవులు ప్రకటించారు. ఒకవైపు ఆరోగ్య చైతన్యాన్ని మిళితం చేస్తూ యోగా దినోత్సవం జరిగేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు ఊపందుకున్నాయి. బీచ్ రోడ్ నుంచి భీమిలి వరకు చేపలవేటు ఆపేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఆంక్షలు విధించింది. మొత్తానికి విశాఖ వాసులకు ఇది ఓ ప్రత్యేకమైన అనుభూతిగా మిగిలిపోనుంది! విశాఖపట్నం.. అందమైన బీచ్‌లు, ఆహ్లాదకర వాతావరణం, ఇప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కేంద్రంగా మారుతోంది. జూన్ 21న జరగనున్న యోగా డే వేడుకలు విశాఖను మరోసారి దేశవ్యాప్తంగా దృష్టిలోకి తెస్తున్నాయి. ఈ వేడుకలు చిన్న మట్టిలో కాదు.. ప్రధాన వేదికగా ఆర్కే బీచ్ రోడ్డునే మలుస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో యోగా ప్రదర్శన జరగడం ఇదే తొలిసారి కావొచ్చు! ఈ వేడుకల్లో ప్రత్యేకతేమిటంటే ? దాదాపు 25,000 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేయబోతున్నారు. ఇది నమ్మలేని విషయం లాగే ఉంటుంది కానీ నిజం! ఒకే సమయంలో వేలాది మంది విద్యార్థులు విశాఖ బీచ్ మీద సూర్యుడికి నమస్కారం చేస్తూ యోగా చేస్తే.. ఆ దృశ్యం చూడడానికి దేశమంతా ఎదురు చూస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రుల బృందం కూడా హాజరుకానుంది. ఇదిలా ఉండగా, ప్రధాని నరేంద్ర మోదీ కూడా యోగా దినోత్సవ సందర్భంగా విశాఖకు రానున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో నగరంలో భద్రతా ఏర్పాట్లు చాలా కట్టుదిట్టంగా చేపట్టారు. ముఖ్యంగా బీచ్ రోడ్ పరిసరాల్లో పోలీసులు, నేవీ, కోస్టల్ సెక్యూరిటీ, ఇంటలిజెన్స్ విభాగాలు కలిసి పటిష్టంగా గస్తీలు పెడుతున్నాయి. ఈ రెండు రోజులు.. జూన్ 20, 21 తేదీల్లో విశాఖపట్నం నగరంలో సెలవులు ప్రకటించడం ద్వారా ట్రాఫిక్, జనసంద్రం వంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా, ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించారు. అంటే ఈ రెండు రోజులు సముద్రంలో పడవలు కనిపించవు. ఎందుకంటే భద్రతే ముఖ్యం. ఇది మత్స్యకారులకు తాత్కాలిక అసౌకర్యంగా కనిపించినా, దేశ భద్రత పరంగా చూస్తే, అవసరమైన జాగ్రత్తే. ఈ కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రాధాన్యత ఇచ్చిన అంశం.. ప్రత్యామ్నాయ వేదికగా ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో కూడా ఏర్పాట్లు. అంటే మోదీ పర్యటన, వాతావరణ పరిస్థితులను బట్టి వేడుకల వేదికను మార్చే అవకాశం కూడా ఉంటుంది. అధికారులు ఎలాంటి అవాంతరం లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఈ వేడుకలు కేవలం యోగా ప్రదర్శనలు మాత్రమే కాదు. ఇది మన సంప్రదాయం, ఆరోగ్య జీవనశైలి, దేశ గౌరవం అన్నీ కలిసొచ్చే సందర్భం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రభుత్వం వారి సామాజిక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. యోగా వంటి సంప్రదాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఇది ఒక చారిత్రక ముందడుగు అని చెప్పొచ్చు. విశాఖ నగరం ప్రస్తుతం పూర్తిగా యోగా మూడ్‌లోకి వెళ్లిపోయింది. రోడ్డులన్నీ శుభ్రంగా మెరిసిపోతున్నాయి. ఫ్లెక్సీలు, డెకరేషన్లు, బీచ్ రోడ్ వెంట ప్రత్యేక ఏర్పాట్లు నగరాన్ని మరోసారి వేడుకల నగరంగా మార్చాయి. అంతే కాదు, కేంద్రం నుండి పలువురు ఉన్నతాధికారులు, యోగా గురువులు, ఆయుర్వేద, నాటురోపతి రంగాల నిపుణులు కూడా విశాఖకు రానున్నారు. సారాంశంగా చూస్తే, ఈ యోగా డే వేడుకలు విశాఖను మరోసారి జాతీయ వార్తలకీ, ప్రపంచ దృష్టికీ తెస్తున్నాయి. బీచ్ సిటీగా మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికత, ఆరోగ్య చైతన్యానికి కేంద్రంగా మారుతోన్న విశాఖకు ఇది ఒక పెద్ద గుర్తింపు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, అధికారుల సమర్థ కార్యాచరణ, ప్రజల సహకారం.. ఇవన్నీ కలిసొస్తే విశాఖ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం ఖాయం. ఇప్పుడైతే చెప్పాలి.. విశాఖలో ఇప్పుడు ప్రతి శ్వాస యోగా శ్వాసే!

# ఏపీలో మావోల కదలికలు

విశాఖపట్టణం, జూన్ 20, (న్యూస్ పల్స్)ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేపట్టిన ఆపనేషన్లలో మావోయిస్తులకు ద్బెమిాద దెబ్బతగులుతూనే ఉంది. వరుస ఆపరేషన్లలో మావోయిస్టు పార్టీ కీలక సెంట్రల్ నేతలు ఒక్కొరు హతమవుతున్నారు. ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం నుంచి రంపచోడవరం డివిజన్‌వైపు మావోనేతలు ఇటువైపుగా వరుస కట్టడం వారి ఉనికికే ప్రమాదాన్ని తీసుకొస్తుందా అంటే అవుననే అంటున్నారు. పోలీసులు చేపడుతున్న కూంబింగ్‌లో వరుసగా మావోల కీలక నేతలు హతమవుతున్న నేపథ్యంలో జూన్ 18 మావోలకు మరింత పెద్దదెబ్బ తగిలినట్లయ్యింది.. రంపచోడవరానికి 26 కిలోమీటర్లు దూరంలో ఉన్న దేవిపట్నం మండలం కించకూరు కాకవాడ గండి దట్టమైన అటవీప్రాంతంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురుకాల్పుల్లో కీలక నేతలు మృత్యువాత పడడం సంచలనంగా మారింది.చాలా రోజులుగా రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో మావోల కదలిక కూడా అంతంత మాత్రంగా మారిందని అయితే తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ప్రాంతంలో మావోయిస్టులు కదలికలు ఉన్నాయనే తెలుస్తోంది. పోలీసులు, మావోల మధ్య జరిగి ఎదురు కాల్పుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రావి వెంకట హరిచైతన్య అలియాస్ అరుణ(మావోయిస్టు నేత చలపతి సతీమణి), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అంజు మృతి చెందారు. దీంతో రంపచోడవరంలో మావో కదలికలున్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలిసింది.. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో పోలీసులు పనిచేస్తుండగా వరుస సంఘటనలతో కీలక సెంట్రల్‌కమిటీ నేతలు దుర్మరణం చెంది పార్టీ కోలుకోలేని స్థితిలోకి వెళ్లింది.. ఈక్రమంలోనే ఏవోబీ నుంచి ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి వచ్చే రంపచోడవరం డివిజన్‌లోకి మావోయిస్తు పార్టీ కీలక నేతలు వరుస కడుతున్నారని పోలీసలు గుర్తించారు. ఈక్రమంలోనే ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు కీలక నాయకుడిగా ఉన్న చలపతిరావు అలియాస్ చలపతి కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం డివిజన్ చింతూరు ఏజెన్సీ ప్రాంతం ముక్కాళి అటవీప్రాంతంలో జరిగింది. ఆ తరువాత ఇదే జిల్లాలోని వై.రామవరం ఏజెన్సీ ప్రాంతంలోని యార్లగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఈప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది.. కగార్ ఆపరేషన్‌లో భాగంగా గ్రేహౌండ్స్ బలగాలు రంపచోడవరం డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తుండడానికి కారణం ప్రధానంగా ఈ ప్రాంతంలోకి గత కొంతకాలంగా మావోయిస్తులు వస్తుండడం కారణంగా నిలుస్తోందంటున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతి పరిజ్ఞానంతో మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా పెట్టిన పోలీసులు దట్టమైన అడవుల్లో మావోల ప్రతీ కదలికను ఇట్టే పసిగడుతున్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవుల్లో సైతం థర్మల్ డ్రోన్ల సాయంతో మావోల కదలికలను పసిగట్టగలుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం నుంచి అల్లూరి జిల్లాలోని రంపచోడవరం డివిజన్‌లోకి అటవీమార్గం ద్వారా ఇటీవల కాలంలో వచ్చిన పలువురు మావోయిస్టు పార్టీ కీలకనేతలు ఎదురు కాల్పుల్లో మృతిచెందారు. రంపచోడవరం సమీపంలోని మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఇద్దరు మృతి చెందడం కూడా మావోలు మరో మార్గంలేని స్థితిలోనే రంపచోడవరం డివిజన్‌లో తలదాచుకుని మృత్యువాతపడ్డారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# జూలై 1 నుంచి అంగన్వాడీలో మార్పులు

తిరుపతి, జూన్ 20ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీ విధానంలో మార్పులు రానున్నాయి. కేంద్రం ఫేస్ రికగ్నిషన్ గుర్తింపును తప్పనిసరి చేసింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. 3-6 ఏళ్ల పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ఇది వర్తిస్తుంది. పౌష్టికాహారం పంపిణీలో మరింత పారదర్శకత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారం తీసుకునే పిల్లల వివరాలను నమోదు చేస్తారు. ఆగస్టు 1 నుంచి గర్భిణులు, పిల్లల నమోదులో కూడా ముఖ గుర్తింపు తప్పనిసరి. ఈ మేరకు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆదేశాలు జారీ చేసింది.పోషణ ట్రాకర్‌లో ఫేస్ రికగ్నిషన్ ఆధారిత సేవలను అమలు చేయనున్నారు. ఈ నెల 30 నుంచి లబ్ధిదారుల ప్రొఫైల్‌లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. దీంతో పౌష్టికాహారం పంపిణీ సమయంలో ఈఖీూ (ఫోటో క్యాప్చరింగ్, ఈ-కేవైసీ) తప్పనిసరి అవుతుంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కొత్త విధానం వల్ల ఆహార పంపిణీలో మరింత కచ్చితత్వం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. అంగన్‌వాడీ సెంటర్ల కోసం కంటెయినర్లను వాడుకలోకి తీసుకొస్తోంది. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల కోసం పక్కా భవనం కట్టాలంటే ఎక్కువ సమయం పడుతోంది. అందుకేప్రభుత్వం కంటెయినర్లలో సెంటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే పార్వతీపురం మన్యంలోని గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను కంటెయినర్లలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా అంగన్‌వాడీ కేంద్రాల కోసం కంటెయినర్లను సిద్ధం చేశారు అధికారులు. వీటిలో రెండు గదులు, బాత్రూమ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. దీని కోసం రూ.10 లక్షలు అవుతోందని అధికారులు చెబుతున్నారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించే ఆహారం గురించి కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి మరింత రుచికరమైన, ఎక్కువ పోషకాలుండే ఆహారం అందించాలని నిర్ణయించారు.. ఈ మేరకు 3-6 ఏళ్ల వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేస్తున్నారు. ప్రతివారం రెండు రోజులు మధ్యాహ్నం వేళ ఎగ్ ఫ్రైడ్‌రైస్‌తో పాటుగా అదేరోజు ఉదయం టిఫిన్‌లో ఉడికించిన శనగలు అందిస్తారు. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగిస్తారు.. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించారు. అంతేకాదు బాలామృతంలో మార్పులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. పిల్లలకు అందించాల్సిన పోషకాలతో బాలామృతంలో మార్పులు చేసే బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో అంగన్‌వాడీలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.

# అమాత్య...కోసం మారారా....



ఏలూరు, జూన్ 20, దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చాపకింద నీరులా పనిచేసుకుపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆయన తన నాయకత్వాన్ని మరింతత పటిష్టం చేసుకునే దిశగా అడుగులువేస్తున్నట్లు కనపడుతుంది. వివాదాలకూ దూరంగా ఉంటున్నారంటే చింతమనేనిప్రభాకర్ కు పార్టీ పెద్దల నుంచి ఏదో సూన లాంటిది వచ్చినట్లే కనపడుతుంది. అందుకే చింతమనేని ప్రభాకర్ గత ఏడాది కాలంగా కాంట్రవర్సీ జోలికి వెళ్లకుండా తన పనులను మాత్రం నెరవేర్చుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశంపార్టీలో ఫైర్ బ్రాండ్ లీడర్. గతంలో ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఇరుక్కునే వారు. ఆయన వివాదంలో లేకపోతేనే నాడు వార్త అయ్యేది. కానీ నేడు ఏడాది నుంచి తన పనేదో తానుచేసుకుపోతున్నారంటే ఏదో ఉందన్నది పార్టీలోనూ, దెందులూరు నియోజవర్గం టీడీపీ క్యాడర్ లో జరుగుతున్న చర్చ. తెలుగదేశంపార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని ప్రభాకర్ స్టయిల్ వేరుగా ఉంటుంది. వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్నది వాస్తవం. పార్టీ అంటే పడిచచ్చిపోయే నేత కావడంతో చింతమనేని ప్రభాకర్ ను టీడీపీ నాయకత్వం దూరం పెట్టదు.చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆ సానుభూతితో పాటు కూటమి హవా కూడా తోడవ్వడంతో 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అబ్బయ్యచౌదరిపై విజయం సాధించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చింతమనేని ప్రభాకర్ పూర్తిగా సాధుజీవిగా మారారు. గతంలో అధికరారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు చింతమనేనిని ఇలా చూడలేదన్నది పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్న మాట. సన్నిహితుల సూచనలతో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. తర్వాత కూడా ఆయన తగ్గలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. తాను నిత్యం నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తున్నా ఎందుకు ఓటమి చెందానన్నది తనకే అర్థంకావడం లేదన్నది చింతమనేని ప్రభాకర్ సన్నిహితులవద్ద వ్యాఖ్యానిస్తుంటారట. అయితే వివాదాల వల్లనే ఆయనను జనం 2019 ఎన్నికల్లో దూరం పెట్టారని సన్నిహితులు చెప్పడంతో ఇప్పుడు ఆయన పెద్దగా కనిపించడం లేదు. అలాగనిపార్టీలోనూ, నియోజకవర్గంలోనూయాక్టివ్ గా లేడని కాదు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచిపేరు తెచ్చుకునే ప్రయత్నం నిరంతరం చేస్తున్నారు. ంశ్రీబనీ .. 2014 లో పార్టీ గెలిచినప్పుడు చింతమనేని ప్రభాకర్ కు మంత్రి పదవి దక్కకపోవడానికి వివాదాలే కారణమని అంటున్నారుర. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న ప్పటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు.

# పాదయాత్రకు రిహార్సల్స్...

విజయవాడ, జూన్ 20,వైసీపీ అధినేత జగన్ మరొకసారి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. అందుకోసమే ట్రయల్ గా ఇప్పుడు జిల్లాలను పర్యటిస్తున్నారట. ప్రజల్లో తనకు ఉన్న ఇమేజ్ తగ్గిందా? లేదా? అన్న అంచనాలను వేసుకోవడానికే జగన్ ఈ రకమైన పర్యటనలు చేపట్టినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో తాను పర్యటించిన తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని జగన్ భావిస్తున్నారని తెలిసింది. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన యాత్ర సక్సెస్ అయి అధికారం దక్కడంతో ఈసారి కూడా అదే ఫార్ములాతో వెళ్లాలన్నది జగన్ అభిప్రాయంగా ఉంది. అయితే ఏ సమయంలో పాదయత్ర నిర్వహిచాలన్నది ఇంకా నిర్ణయించకపోయినా 2027 లో యాత్రకు శ్రీకారం చుట్టే అవకాశముందని సీనియర్ నేతలు ఒకరు తెలిపారు. వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. రాయలసీమలో తన గ్రాఫ్ పెరిగిందని జగన్ భావిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరికి వెళ్లినప్పుడు చివరకు తాను ప్రయాణించే హెలికాప్టర్ కూడా ధ్వంసమయింది. అలాగే తిరుపతిలో తొక్కిసలాట జరిగి మరణించినప్పుడు పార్టీ కార్యకర్తలు విపరీతంగా వచ్చారు. ఇక కడప తన సొంత జిల్లా కావడంతో ఈసారి తనకు ప్రజలు అండగా నిలబడతారని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాకు వెళ్లినప్పుడు నంద్యాల ప్రాంతంలో కూడా జనం పోటెత్తారు. దీంతో రాయలసీమలో ఇక తనకు ఇబ్బంది లేదని, తిరిగి తన ఇమేజ్ బిల్డప్ అయిందని జగన్ పూర్తిగా విశ్వసిస్తున్నారు. తన పాలనకు, ప్రస్తుతకూటమి పాలనకు బేరీజు వేసుకున్న ప్రజలు క్రమంగా తనవైపునకు సీమలో తిరుగుతున్నారని భావిస్తున్నారు. పొదిలి, పల్నాడు పర్యటనలు సక్సెస్ కావడంతో ఇక ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో అనూహ్య స్పందన లభించింది. చివరకు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. జనం హెలికాప్టర్ ల్యాండ్ అయిన దగ్గరనుంచితిరిగి టేకాఫ్ అయ్యేంత వరకూ తన వెంటే ఉండటంతో ఆ జిల్లాపై కూడా భరోసా వచ్చింది. తెనాలి పర్యటనకు వెళ్లినప్పుడు కూడా నం పోటెత్తారు. తాజాగా పల్నాడు జిల్లాలో పర్యటన కూడా ఫుల్లు సక్సెస్ అయిందని వైసీపీ వర్గాలే కాదు అందరూ ఒప్పుకుంటున్నారు. రెంటపాళ్ల గ్రామానికి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టిందంటే అడుగడుగునా జగన్ ను కార్యకర్తలు ఎలా కాళ్లకు అడ్డంపడ్డారన్నది అర్థం అవుతుంది. రాజధాని అమరావతి పక్కన ఉన్న గుంటూరు జిల్లాలో తన పర్యటన గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక జగన్ ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది. శ్రీకాకుళం, విశాఖపట్నంలో పార్టీ బలహీనంగా ఉందని జగన్ వివిధ నివేదికల ద్వారా తెప్పించుకుని దానిని సెట్ రైట్ చేసి అక్కడ బలమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఆ జిల్లాలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. ఇక గెలుపునకు ఖచ్చితంగా అత్యధిక స్థానాలు సాధించాల్సిన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కూడా జగన్ వివిధ దశల్లో పర్యటించిన తర్వాత పాదయాత్ర మొదలు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం అనుకూలంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నారు. దీంతో పాటు పార్టీలో ఎక్కడెక్కడ ఏ రకమైన లోపాలున్నాయన్నది కూడా గుర్తించేందుకు పాదయాత్ర ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారు. అయితే ప్రభుత్వంపై ఇంకా బాగా వ్యతిరేకత పెరిగిన తర్వాత మాత్రమే పాదయాత్ర చేపడితే మంచి ఊపు లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అందుకోసమే ముందుగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసిన తర్వాత మంచి ముహూర్తం చూసుకుని 2027లో పాదయాత్ర మొదలుపెట్టి ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఈసారి కూడా గతంలో మాదిరిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాతనే పాదయాత్ర ప్రారంభించాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర రోడ్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదు కానీ బహుశ ఈసారి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ జగన్ పాదయాత్ర చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి పాదయాత్ర మరోసారి అధికారాన్ని తెచ్చిపెడుతుందా? లేదా? అన్నది మాత్రంచూడాల్సి ఉంది.

# లిక్కర్ లీడర్ల వంతు....

తిరుపతి, జూన్ 20,ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎప్పుడు ఏంజరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ ఈ కేసులో తొమ్మిది మంది అరెస్టయ్యారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తో ఇక వరసగా రాజకీయ నేతలు అరెస్ట్అవుతారన్న ప్రచారం జరుగుతుంది. 2019 నుంచి 2024 మధ్య మద్యంవిక్రయాల్లో పెద్దయెత్తున కుంభకోణం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. కొన్ని నెలల నుంచి దీనిపై సుదీర్ఘంగా దర్యాప్తు చేస్తున్న సిట్అధికారులు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇచ్చిన క్లూ ఆధారంగా రాజ్ కేసిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో రాజ్ కేసిరెడ్డి కీలక నిందితుడని పేర్కొన్నారు. ఇదే కేసులో రాజ్ కేసిరెడ్డి, చాణక్య, పైలా దిలీప్, సజ్జల శ్రీధర్ రెడ్డి, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఇక తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా అరెస్టయ్యారు. ఆయనతో పాటు చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేశ్ నాయుడును కూడా అరెస్ట్ చేశారు. ఇక ఇదే కేసులో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డి పేరు బాగా ప్రచారంలో ఉంది. మిధున్ రెడ్డి ఇప్పటికే తనను అరెస్ట్ చేయవద్దంటూ ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో ఈ కేసులో బిగ్ బాస్ పేరు కూడా ప్రముఖంగా వినిపస్తుంది. దీంతో చెవిరెడ్డి తర్వాత ఎవరు అరెస్టవుతారన్న దానిపై ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో 37, 38 నెంబరు నిందితులుగా ఉన్నవారిని అరెస్ట్ చేయడంతో ఇక తర్వాత ఎవరన్నది హాట్ టాపిక్ గా మారింది. కోట్లాది రూపాయలను విదేశాలకు తరలించారని ఇప్పటికే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేసు నమోదు చేశారు. రిమాండ్ లో ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప, రాజ్ కేసిరెడ్డిలను విచారించారు. మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ కూడా దర్యాప్తు చేస్తుంది. అయితే చెవిరెడ్డి అరెస్ట్ తో రాజకీయ నేతల అరెస్ట్ ల పర్వం ప్రారంభమయినట్లే కనిపిస్తుంది. ఇక దీంతో తర్వాత మిధున్ రెడ్డి ని అదుపులోకి తీసుకుంటారా? లేక అంతకంటే అత్యున్నత స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తారా? అని వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలయింది.

# స్పోర్ట్స్ న్యూస్

## 3-1 తేడాతో గెలవడం ఖాయం.. సచిన్ టెండూల్కర్ జోస్యం




భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ నేడు ప్రారంభం కానుంది. హెడింగ్లే, లీడ్స్‌లో శుక్రవారం తొలి మ్యాచ్ జరగనుంది. టీమిండియా తమ కీలక ఆటగాళ్లు లేకుండా కొత్త ప్లేయర్లతో బరిలోకి దిగుతుండటంతో ఈ సిరీస్‌పై ఉత్కంఠ నెలకొంది. ఈ కీలక టెస్ట్ సిరీస్‌కు ముందు భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కీలక అంచనా వేశారు.మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అభిప్రాయం ప్రకారం.. ఈ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఇంగ్లండ్ జట్టును ఓడించనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లండ్ జట్టును 3-1 తేడాతో ఓడిస్తుందని సచిన్ టెండూల్కర్ అన్నారు. అంతే కాకుండా 18 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో భారత్ టెస్ట్ సిరీస్ గెలుస్తుందని కూడా జోస్యం చెప్పారు. ఈఎస్పీఎన్ క్రిక్‌ఇన్ఫోతో సచిన్ టెండూల్కర్ మాట్లాడుతూ .. "నేను భారత్ 3-1తో గెలుస్తుందని అంచనా వేస్తున్నాను." అని వెల్లడించారు.2007లో రాహుల్ ద్రవిడ్ కెప్టెన్సీలో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలిచిన భారత జట్టులో సచిన్ సభ్యుడిగా ఉన్నాడు. ఆ సిరీస్ తర్వాత భారత్ ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్ గెలవలేదు. సచిన్ టెండూల్కర్ 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్‌కు కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. శుభ్‌మన్ గిల్ 32 మ్యాచ్‌లు ఆడిన తర్వాత భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా మారాడు. ఈ పర్యటనలో శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ప్రదర్శన చేస్తారని సచిన్ టెండూల్కర్ నమ్ముతున్నారు. ఇంగ్లండ్‌లో విజయవంతం కావడానికి సచిన్ టెండూల్కర్ సూత్రాన్ని కూడా వివరించారు. అక్కడి పరిస్థితులు బ్యాటింగ్ చేయడానికి కఠినంగా ఉంటాయని ఆయన అన్నారు.భారత్ తరఫున ఆడటం ఒక పెద్ద బాధ్యత అని సచిన్ టెండూల్కర్ పేర్కొన్నారు. భారత్ కోసం ఆడటమే ఒక బాధ్యత అని.. ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా ఆ పరుగులు చాలా అమూల్యమైనవని తెలిపారు. 11వ నంబర్ కూడా వేరే సామర్థ్యంలో బాధ్యతను నిర్వర్తిస్తుందన్నారు. ఆ(నంబర్ 4) బాధ్యతను గిల్ నిర్వర్తించగలడని ప్రజలు నమ్మడం మంచి విషయమన్నారు. ప్రజలకు అతనిపై ఉన్న అంచనాలు సానుకూల సంకేతమని.. ఎందుకంటే ప్రజలకు అతనిపై నమ్మకం ఉందన్నారు. గిల్ ఏదైనా ప్రత్యేకంగా చేస్తాడని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానని సచిన్ టెండూల్కర్ స్పష్టం చేశారు.

## మహిళా క్రికెట్‌కు నేను అర్హురాలినే.. అనయ బంగర్ పోస్ట్ వైరల్

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ ఐసీసీ, బీసీసీఐలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఐసీసీ, బీసీసీఐ ట్రాన్స్‌జెండర్ అథ్లెట్లకు మద్దతు ఇవ్వాలని కోరారు. ట్రాన్స్‌జెండర్ క్రికెటర్లను మహిళల క్రికెట్‌లో ఆడేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. అనయ బంగర్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఒక వీడియోను షేర్ చేస్తూ.. తాను మహిళల క్రికెట్‌కు అర్హురాలినని వెల్లడించింది. గతంలో ఆర్యన్ బంగర్‌గా పిలవబడిన అనయ బంగర్.. తాను హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ(హెచ్‌ఆర్టీ) తీసుకున్న తర్వాత ఒక అథ్లెట్‌గా తాను చేసిన ప్రయాణాన్ని పంచుకోవడంతో పాటు 8 పేజీల అథ్లెట్ టెస్టింగ్ నివేదికను ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు.ఆ వీడియో సందేశంలో అనయ బంగర్ మాట్లాడుతూ.. తాను మహిళల క్రికెట్‌లో పాల్గొనేందుకు అర్హురాలినని అనయ పేర్కొన్నారు. ఒక ఏడాది పాటు హెచ్‌ఆర్టీ పూర్తి చేసుకున్న తర్వాత మాంచెస్టర్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీతో కలిసి ఈ పరీక్షలు చేయించుకున్నట్లు అనయ వెల్లడించారు. ఈ పరీక్షల్లో భాగంగా తన కండరాల బలం, ఓర్పు, గ్లూకోజ్, ఆక్సిజన్ స్థాయిలను సిస్‌జెండర్ మహిళా అథ్లెట్లతో పోల్చి చూశారని, ఆయా పారామీటర్లు సిస్‌జెండర్ మహిళా అథ్లెట్ల ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నాయని పరీక్షా నివేదికలు తెలిపాయని ఆమె పేర్కొన్నారు.ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు.. వైభవ్ సూర్యవంశీకి బోన్ టెస్ట్ చేయనున్న బీసీసీఐ!ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు.. వైభవ్ సూర్యవంశీకి బోన్ టెస్ట్ చేయనున్న బీసీసీఐ!ఆ వీడియోలో అనయ మాట్లాడుతూ.. "మొట్టమొదటిసారికి ట్రాన్స్ ఉమెన్ అథ్లెట్‌గా మారిన నా ప్రయాణానికి సంబంధించిన శాస్త్రీయ రిపోర్టులను అందరికీ చూపిస్తున్నాను. హార్మోన్ థెరపీ ప్రారంభించిన అనంతరం నా శరీరంలో చాలా మార్పులు వచ్చాయి. ఈ రిపోర్టులకు సంబంధించిన డేటా మొత్తం ఉంది. ఈ రిపోర్టును బీసీసీఐ, ఐసీసీకి పంపిస్తున్నాను. ఇది కేవలం నిజాలను చెప్పడం గురించే. ఎవరు అంగీకరించినా, లేకపోయానా పరవాలేదు. థాంక్యూ" అంటూ అనయ బంగర్ చెప్పుకొచ్చింది. తన ఇన్‌స్టా పోస్ట్‌కు.. "సైన్స్ ప్రకారం నేను మహిళల క్రికెట్ ఆడేందుకు అర్హురాలిని. ఇప్పుడు అసలు ప్రశ్న ఏంటంటే.. ప్రపంచం ఈ నిజాన్ని వినడానికి సిద్ధంగా ఉందా?" అంటూ క్యాప్షన్ జోడించారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుత నిబంధనల ప్రకారం ట్రాన్స్‌జెండర్ క్రికెటర్లు మహిళల క్రికెట్లో పాల్గొనడానికి అవకాశం లేదు. వారిని క్రికెట్లోకి అనుమతించేది లేదంటూ ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2023 సమయంలో ఐసీసీ బోర్డు నిర్ణయం తీసుకుంది. అనయ బంగర్ గతేడాది హార్మోనల్ రీప్లేస్మెంట్ థెరపీ, లింగ నిర్ధారణ శస్త్రచికిత్స చేయించుకున్నారు.



## దుర్యోధనుడిగా శిఖర్ ధావన్, శకునిగా చాహల్.. సోషల్ మీడియాలో రచ్చ!



క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన శిఖర్ ధావన్, యుజ్వేంద్ర చాహల్ ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా సంచలనం సృష్టిస్తున్నారు. వారిద్దరి అల్లరి, అద్భుతమైన కామెడీ టైమింగ్ మరోసారి అభిమానుల ముఖాలపై చిరునవ్వులు పూయించాయి. ఇటీవల శిఖర్ ధావన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను పంచుకున్నారు, అందులో శిఖర్ ధావన్, యుజ్వేంద్ర చాహల్ మహాభారతంలోని రెండు ప్రసిద్ధ పాత్రలను పోషిస్తూ కనిపించారు.ఈ వీడియోలో శిఖర్ ధావన్ దుర్యోధనుడిగా, యుజ్వేంద్ర చాహల్ శకుని మామగా నటించారు. ఇద్దరూ మహాభారతంలోని ఒక ఐకానిక్ డైలాగ్‌పై అద్భుతమైన అభినయం ప్రదర్శించారు. ఇద్దరు ఆటగాళ్ల సాంప్రదాయ రాజ వస్త్రధారణ, హావభావాలు చాలా శక్తివంతంగా ఉన్నాయి. దీనికి సంబంధించిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వీడియో పోస్ట్ చేసిన వెంటనే ఇన్‌స్టా, ట్విట్టర్‌లలో అభిమానులు సరదాగా స్పందించడం ప్రారంభించారు. అభిమానులు వారి వీడియోపై మీమ్స్ చేయడం కూడా ప్రారంభించారు. ఈ వీడియోను ఇప్పటివరకు లక్షలాది మంది చూశారు. వేల సంఖ్యలో లైక్‌లు వచ్చాయి. అభిమానులు మీమ్స్‌ని సృష్టించి, వారి నటనను అసలు టీవీ నటీనటులతో పోల్చారు. చాలా మంది వారి పోస్ట్‌లపై వ్యాఖ్యానిస్తూ, "క్రికెట్ శకుని, దుర్యోధనుడు తిరిగి వచ్చారు" అని రాశారు.శిఖర్ ధావన్ మరియు యుజ్వేంద్ర చాహల్ మైదానంలోనే కాదు, మైదానం బయట కూడా తమ సరదా శైలితో ఫ్యాన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంటారు. ఈ జోడి గతంలో కూడా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, సరదా డ్యాన్స్ వీడియోలు, యాక్టింగ్ క్లిప్‌ల ద్వారా అభిమానులను అలరించారు. అందుకే సోషల్ మీడియాలో శిఖర్ ధావన్,ఓఓతిజ్వేంద్ర చాహల్‌కు లక్షల్లో ఫాలోయింగ్ ఉంది. అభిమానులు వారి జోడిని ఎంతగానో ఇష్టపడతారు.

## విరాట్ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేస్తా: శుభ్‌మన్ గిల్

విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన నాలుగో స్థానంలోనే తాను బ్యాటింగ్ చేస్తానని టీమిండియా నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశాడు. విరాట్ కోహ్లీ లేని లోటును పూడ్చడం కష్టమని, ఆ స్థానాన్ని భర్తీ చేసే ప్రయత్నం చేస్తానని తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా.. ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు సిద్దమైంది. శుక్రవారం లీడ్స్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కూడా ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో టీమిండియా టెస్ట్ సారథ్య బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌తోనే గిల్ కెప్టెన్సీ కెరీర్ ప్రారంభం కానుంది.తొలి టెస్ట్ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సిరీస్ కోసం తాను విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను ప్రత్యేకంగా కలిసానని, ఇక్కడి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నానని వెల్లడించాడు. 'దేశానికి సారథ్యం వహించడం ఏ ఆటగాడికైనా దక్కే అత్యున్నత గౌరవం. టీమిండియా సారథ్య బాధ్యతలు దక్కడం సంతోషంగా ఉంది. కోహ్లీ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన నాలుగో స్థానంలో నేను బ్యాటింగ్ చేస్తాను. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. కెప్టెన్‌గా జట్టులో మంచి వాతావరణాన్ని సృష్టించడంపై ఫోకస్ పెట్టాను. యువ ఆటగాళ్లకు అండగా నిలవడం.. వారు నిలకడగా రాణించేలా ప్రోత్సహించడం కెప్టెన్‌గా నా లక్ష్యం.తుది జట్టు కూర్పుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే రెండు, మూడు కాంబినేషన్స్‌ను సిద్దం చేసుకున్నాం. పిచ్ కండిషన్స్‌ను బట్టి తుది నిర్ణయం తీసుకుంటాం. ఇంగ్లండ్‌లోని వాతావరణం పిచ్‌పై ప్రభావం చూపుతుంది. రోహిత్, విరాట్ కోహ్లీలతో నేను మాట్లాడాను. ఐపీఎల్ సందర్భంగా వారిని కలిసాను.

## టాస్ గెలిచిన ఇంగ్లండ్.. గిల్ సేన ఫస్ట్ బ్యాటింగ్.. సాయి సుదర్శన్ అరంగేట్రం



లీడ్స్ : శుభమన్ గిల్ నేతృత్వంలో టీమిండియా జట్టు ఫస్ట్ బ్యాటింగ్ చేయనున్నది. లీడ్స్ లో ఇవాళ ఇంగ్లండ్‌తో తొలి టెస్టు ప్రారంభం అవుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు మొదట బౌలింగ్ ఎంచుకున్నది. ఒకవేళ టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేసేవాళ్లమని గిల్ పేర్కొన్నాడు. జట్టులోకి సాయి సుదర్శన్‌ను తీసుకున్నట్లు గిల్ తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ టాప్ పర్ఫార్మెన్స్ ఇచ్చిన సాయి.. టెస్టుల్లో అరంగేట్రం చేస్తున్నాడు. శార్దూల్ ఠాకూర్ కూడా తుది జట్టులో స్థానం సంపాదించాడు. ఇంగ్లండ్ జట్టులో పోప్‌కు స్థానం కల్పించినట్లు కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. బౌలింగ్ యూనిట్‌లో వోక్స్, కార్సేలు చోటు సంపాదించారు.

## ఆ విషయంలో చరిత్ర సృష్టించిన ఐపిఎల్-2025 ఫైనల్



ఈ ఏడాది జరిగిన లీగ్ (ఎఖఒ 2025) సర్వత్ర ఆసక్తికరంగా సాగింది. దాదాపు అన్ని మ్యాచ్‌లు ఉత్కంఠగా జరిగాయి. సిరీస్ ఆరంభం నుంచి అద్భుతమైన ప్రదర్శన చేసన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తొలిసారి ఐపిఎల్ ట్రోఫీని అందుకుంది. అయితే ఈ ఏడాది జరిగిన ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్ వీక్షణ సమయం 31.7 బిలియన్ నిమిషాలు అని అధికారిక టివి మరియు డిజిటల్ ప్రసారకులు జియో హాట్‌స్టార్ వెల్లడించింది. టివి, డిజిటల్ వ్యూయర్‌షిప్‌లో ఇది సరికొత్త రికార్డు కావడం విశేషం.టివి వ్యూయర్‌షిప్‌లో అత్యధిక రీచ్ (169 మిలియన్ వీక్షకులు, 15 బిలియన్ నిమిషాల వీక్షణ సమయం) నమోదు చేసిన టి-20 మ్యాచ్‌గా ఇది ప్రపంచరికార్డు సాధించింది. జియో హాట్‌స్టార్‌లోనూ ఈ మ్యాచ్ చరిత్రను తిరగరాసింది. 892 బిలియన్ వీడియో వ్యూస్, 55 మిలియన్ల పీక్ కంకరెన్సీ, 16.74 బిలియన్ నిమషాల వీక్షణ సమయంతో ఈ మ్యాచ్ సరికొత్త రికార్డు సాధించింది. సీజన్ మొత్తం కూడా రికార్డు స్థాయిలో వ్యూయర్‌షిప్ సాధించింది. కాగా, జూన్ 3వ తేదీన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగి ఐపిఎల్ ఫైనల్స్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుపై 6 పరుగుల తేడాతో ఆర్‌సిబి గెలిచి తొలిసారి ట్రోఫీని సొంతం చేసుకుంది.

## ధోనీ రికార్డు పై కన్నేసిన పంత్..!!

లీడ్స్: ఇంగ్లాండ్‌లో రిషబ్ పంత్ ఒక ప్రత్యేకమైన రికార్డును నెలకొల్పే అవకాశం ఉంది. ఒకవేళ అది జరిగితే, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును పంత్ అధిగమిస్తాడు.ప్రస్తుత సిరీస్‌లో రిషబ్ పంత్‌కు 267 పరుగులు చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా, జట్టులో కీలక స్థానంలో ఉన్నాడు. అయితే, పంత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. ఒకవేళ అతనికి 289 పరుగులు చేసే అవకాశం వస్తే, అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు.భారత క్రికెట్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం పంత్‌కు చాలా ముఖ్యం. అయితే, గత కొన్ని మ్యాచ్‌లలో అతను ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో జట్టు యాజమాన్యం అతనిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈసారి భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది కాబట్టి, రిషబ్ పంత్ ఈ విజయాలు సాధించే అవకాశం ఉంది.ఈసారి భారత జట్టులో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ లేరు. అందువల్ల, రిషబ్ పంత్ అదనపు బాధ్యతను తీసుకోవాల్సి వస్తోంది. అతను నిలబడి జట్టు స్కోరును పెంచాల్సిన పరిస్థితులు ఉన్నాయి. రిషబ్ పంత్ బాధ్యతాయుతంగా ఆడతాడా లేదా అనే అంచనా అభిమానుల్లో ఉంది.ఈ సందర్భంగా ఒక అభిమాని స్పందిస్తూ.. "భారత జట్టును ఓటమి పాలు చేయకూడదు. రిషబ్ పంత్‌కు తగిన ప్రోత్సాహం ఇవ్వండి" అని కోరాడు.మొత్తానికి రిషబ్ పంత్ రాబోయే మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాడో వేచి చూడాలి.





# సినిమా



## అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్



టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.




## రాజాసాబ్ టీజర్ విడుదల

### ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ



రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.



## పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

## డబుల్ డోస్

### వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత

ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి.

## లండన్‌లో జాన్వీ అందాల విందు



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

## న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు.



ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను.
అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు

Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com